ప్రకాశం జిల్లా తేది:18.07.2024

**ఒంగోలు తాలూకా మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్ దామోదర్ ఐ.పి.యస్ గారు**

**పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ... సిబ్బంది పని తీరుపై ఆరా. గంజాయి, మరియు మాదకద్రవ్యాల పై ప్రత్యేక దృష్టి సారించాలి. స్టేషన్లో UI కేసులు తగ్గించాలి... పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలి: జిల్లా ఎస్పీ గారు**

**విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి**

ఒంగోలు తాలూకా మరియు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ ల పరిసరాలను, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, స్టేషన్ పరిధిలోని మ్యాప్, స్టేషన్లోని పలు రికార్డ్స్ ను మరియు తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ల ఆవరణను పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రికార్డ్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.

పోలీస్ స్టేషన్ ల పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై, ఇతర ప్రాధాన్యత గల విషయాలపై ఆరా తీసి పలు సూచనలు చేసారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, స్టేషన్లో UI కేసులు తగ్గించాలని, పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, దొంగతనాల కట్టడి, ప్రాపర్టీ రికవరీకి ఎక్కువ కృషి చెయ్యాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

నేరాలు కట్టడికి గస్తీ ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా హైవే మొబైల్, రక్షక్ వాహనాలతో పెట్రోలింగ్ , నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చెయ్యాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

పోలీసు స్టేషన్ కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ గారు సూచించారు.




పోలీస్
స్టేషన్




CRIME CHART PART-II OF

